మున్సిపల్ ట్రాక్టర్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు

తాగునీటి సమస్య లేకుండా చూడాలి

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు

పెద్దపల్లి, ఫిబ్రవరి19: ఈ వేసవిలో పట్టణంలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు సంబంధిత అధికారులు, సిబ్బందికి సూచించారు. పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో సోమవారం చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతారెడ్డి అధ్యక్షతన 2024 -24 బడ్జెట్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణంలోని 8 ట్యాంక్‌లను నింపుతూ ప్రతి ఇంటికీ తాగునీరు అందించాలని అధికారులను ఆదేశించారు. వాటర్ లీకేజీ లేకుండా వెంటనే మరమ్మతు చేయించాలన్నారు. మిషన్ భగీరథ పనులు త్వరగా పూర్తి చేయాలని, పట్టణంలోని అన్నీ వాటర్ పైపు లైన్ల నుంచి తాగునీరందించాలని సూచించారు. కౌన్సిలర్లు తమ తమ పరిధిలో వాటర్ రాకుంటే వెంటనే మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం 2024 -25 బడ్జెట్ పై పాలక వర్గం చర్చించింది. అంచనా ఆదాయ బడ్జెట్ రూ. 14. 89 కోట్లు, అంచనా వ్యయం రూ. 14. 69 కోట్లు, మిగులు ఆదాయం రూ. 20 కోట్లు ఉంటుందని అధికారులు వివరించారు. పాలక వర్గం చర్చించి ఆమోదించినట్లు చైర్ పర్సన్ మమతారెడ్డి వెల్లడించారు.

పట్టణాభివృద్ధికి ప్రత్యేక చర్యలు

పట్టణాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు తెలిపారు. సోమవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో పట్టణ ప్రగతి నిధులు రూ. 17 లక్షలతో కొనుగోలు చేసిన 2 ట్రాక్టర్లను (ట్రాక్టర్ విత్ ట్రాలీ) మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతారెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. సమావేశంలో వైస్ చైర్ పర్సన్ నాజ్మీన్ సుల్తానా మొబి న్, కౌన్సిలర్లు, కో -ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్, మేనేజర్ కే శివప్రసాద్, ఎంఏఈ సతీశ్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
PLOT FOR SALE

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును.
నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ

కాల్వశ్రీరాంపూర్, ఫిబ్రవరి19: మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో పెగడపల్లి జడ్పీ హైస్కూల్ విద్యార్థిని పి రష్మిత మొదటి స్థానం, పెగడపల్లి స్కూల్ 9వ తరగతి విద్యార్థి పీ శివప్రసాద్ ద్వితీయ స్థానంలో నిలిచారని ఎంఈవో రాజయ్య తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులను హెచ్ఎం సునీత, ఎంఎస్‌వో మహేశ్, మండల బాధ్యులు గోలి కృష్ణ, బండారి జయప్రకాశ్, కిషన్ కోటిరెడ్డి అభినందించారు.

ముత్తారం, ఫిబ్రవరి 19: ముత్తారంలో సోమవారం మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్టు నిర్వహించారు. పోతారం జడ్పీహెచ్ఎస్ పాఠశాల 9 వ తరగతి విద్యార్థిని త్రినేత్ర ప్రథమ, కేజీబీవీ విద్యార్థిని హర్షిణి ద్వితీయ స్థానంలో నిలిచారు. విజేత లకు బహుమతులు అందజేశారు. ఇక్కడ ఎంఎన్‌వో ఓదెలు, ఉపాధ్యాయులు లక్ష్మణ్, బద్రి, దేవేందర్, మహిపాల్ రెడ్డి, శ్రీనివాస్, సత్యనారాయణ, రాధికలు పాల్గొన్నారు.

పక్కాగా పారిశుధ్య నిర్వహణ

కోల్‌సిటీ, ఫిబ్రవరి 19: నగరంలో పారిశుధ్య నిర్వహణ పక్కాగా చేపట్టాలని రామగుండం బల్దియా కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ ఆదేశించారు. సోమవారం పలు డివిజన్లను సందర్శించి పారిశుధ్య పనులను పరిశీలించారు. అనంతరం నగరపాలక సంస్థ కార్యాలయంలో పారిశుధ్య విభాగం అధికారులు, సూపర్‌వైజర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్త వేర్వేరుగా స్వీకరించాలన్నారు. చెత్త బయట పడవేసిన వారికి జరిమానా విధించాలని ఆదేశించారు. డిప్యూటీ కమిషనర్ త్రియంబకేశ్వర్ రావు, సెక్రెటరీ రాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు శ్యాం, సునీల్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరు మధుకర్, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

బైక్ ర్యాలీ

పాలకుర్తి,ఫిబ్రవరి19: బసంత్ నగర్‌లో ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో కోదండ రామాలయం నుంచి జీడీనగర్ వరకు 100 బైక్‌లతో యువకులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో యువకులు ప్రసాద్, వెంకటేష్, శ్రీనివాస్, తిరుమలచారీ, రమేష్, రంజిత్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

THE KARIMNAGAR DIST.CO-OP.CENTRAL BANK LTD,KARIMNAGAR
ది కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి॥ కరీంనగర్
RBI LICENCE NO: RPCD(H) Coop/6/05.08.03/2011-12, Dt: 28-11-2011 (ప్రభుత్వ భాగస్వామ్య సంస్థ)
email:kardccb@gmail.com, Our Website:www.karimnagardccb.org, Fax 0878-2262192

సర్వసభ్య సమావేశము నోటీసు

ది.కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి॥ కరీంనగర్ యొక్క సర్వసభ్య సమావేశము తేది:20.02.2024, మంగళవారము రోజున ఉ॥11.45 గం॥లకు **"కేంద్ర కార్యాలయము కరీంనగర్"** నందు శ్రీయుత గౌ॥ శ్రీ **కొండూరు రవీందర్‌రావు,** బ్యాంకు అధ్యక్షుల గారి అధ్యక్షతన ఏర్పాటు చేయనైనది. కావున కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు యొక్క గౌరవ సభ్యులందరు సదరు సమావేశమునకు హాజరు కావలసినదిగా కోరనైనది.

కరీంనగర్ 17-02-2024
సం/- యన్. సత్యనారాయణ రావు
ముఖ్యకార్యనిర్వహణాధికారి

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

- బస్తీ దవాఖానాల ఏర్పాటుకు భవనాలను గుర్తించాలి
- కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్

మంథని : అర్జీదారు సమస్య తెలుసుకుంటున్న కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్

మంథని, ఫిబ్రవరి19: ప్రజలు తమ సమస్యలపై ప్రభుత్వ కార్యాలయాల్లో ఇచ్చే దరఖాస్తులను నిర్ధేశిత సమయంలోగా పరిష్కరించాలని కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ ఆదేశించారు. మంథని తహసీల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి కలెక్టర్ హాజరై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.అంతకుముందు కలె క్టర్ డివిజన్ అధికారులతో మాట్లాడి పలు సమస్యలపై చర్చించారు. మంథనిలో బస్తీ దవాఖానాల ఏర్పాటుకు అనువైన భవనాలను గుర్తించాలని, డివిజన్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లను తనిఖీ చేస్తూ వైద్యాధికారులు, గైనకాల జిస్ట్, ఇతర సిబ్బంది పకడ్బందీగా విధులు నిర్వహించేలా పర్యవేక్షించాలని సూచించారు. మంథని డివిజన్ పరిధిలో జరుగుతున్న ప్రసవాలపై సమగ్ర నివేదిక రూపొందించాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యశాలల్లో జరుగుతున్న సాధారణ ప్రసవాలు, సిజేరియన్ల సంఖ్యను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. ప్రభుత్వ దవాఖానలో గైనకాలజిస్టు ఖాళీలు ఉంటే వెంటనే భర్తీ చేయాలని, రోగులు మందులు బయట కొనుక్కునే పరిస్థితి రాకుండా ఎప్పటికప్పుడు స్టాక్‌ను పర్యవేక్షించాలన్నారు. పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరాపై పంచాయతీలు, మంథని మున్సిపాలిటీ దృష్టి సారించాలని ఆదేశించారు. వేసవిలో తాగునీటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మంథని డివిజన్ వ్యాప్తంగా ఉన్న ఇటుక బట్టీలను తనిఖీ చేసి అక్కడ కార్మికులకు ఉన్న పరిస్థితులు, కల్పించిన వసతులు, వారి జీవన విధానం వంటి అంశాలపై సంపూర్ణ నివేదిక శుక్రవారం లోగా అందించాలని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్‌ను ఆదేశించారు. ఎస్సారెస్పీ నీటి విడుదల టెయిల్ ఎండ్ వరకు చేరే విధంగా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు.సాగు నీటి విడుదల సంబంధించిన సమాచారాన్ని ఎప్పటి కప్పుడు రైతులకు అందించాలన్నారు. కార్యక్రమంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి హనుమానాయక్‌తో పాటు డివిజన్ పరిధిలోని అన్ని మండలాల తహసీల్దార్లు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వాలి

పెద్దపల్లి, ఫిబ్రవరి19: ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధాన్యమివ్వాలని, సమస్యలను త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ జే అరుణశ్రీ అధికారులకు సూచించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్‌తో కలిసి ఆమె ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

సమ్మక్క జాతర పనులు సకాలంలో పూర్తి చేయాలి

ఫర్టిలైజర్‌సిటీ : గోదావరి తీరంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న సీపీ శ్రీనివాసులు, డీసీపీ, ఏసీపీలు

పెద్దపల్లి, ఫిబ్రవరి19: జిల్లాలో సమ్మక్క-సారలమ్మ జాతరకు సంబంధించిన పనులు సకాలంలో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గోదావరిఖని, అంతర్గాం గోలివాడ వద్ద నిర్వహించే సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్ల పురోగతి పై జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో సోమవారం సమీక్షించారు. జాతర ఏర్పాట్లపై గతంలో నిర్వహించిన సమావేశంలో నిర్ణయించిన పనుల పురోగతి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. జాతర నిర్వహణకు ఆర్ఎఫ్‌సీఎల్ సహకారం అందించాలని ఆదేశించారు. జాతర నిర్వహించే ప్రదేశాల్లో తాత్కాలిక మరుగుదొడ్లు నిర్మించాలని, షవర్స్ ఏర్పాటు చేయాలని, స్ట్రీలు దుస్తులు మార్చుకోవడానికి గదుల ఏర్పాటు, ఇతర మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. గోదావరి నదీ ప్రాంతంలో సేఫ్టీ ఫెన్సింగ్ ఏర్పాటు పనులను పూర్తి చేయాలన్నారు. జాతర నిర్వహణలో ప్రతి ఒక్క శాఖ తమకు కేటాయించిన విధులను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో కమిషనర్ శ్రీకాంత్, సీఈవో గంప రవీందర్, ఆర్ఎఫ్‌సీఎల్ అధికారులు, కలెక్టరేట్ సూపరిండెంటెండ్ ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

ఏర్పాట్ల పరిశీలన

ఓదెల. ఫిబ్రవరి 19: కొలనూర్ గుట్టల్లో సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లను వివిధ శాఖల అధికారులు పరిశీలించారు. పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లను చేయాలని ఆదేశించారు. శాంతి భద్రతలకు సంబంధించి పొత్కపల్లి ఎస్ఐ అశోక్‌రెడ్డి సమీక్ష జరిపారు. జాతర కమిటీ చైర్మన్ దేవిడి శ్యాంరెడ్డి, డైరెక్టర్లు పనులు త్వరగా చేయిస్తునారు. కార్యక్రమంలో తహసీల్దార్ యాకన్న,ఎంపీడీవో తిరుపతి,ఎంపీవో అబ్దుల్ వాజిద్, స్పెషల్ ఆఫీసర్ మౌనిక, గిర్దావర్ బండ రాజేందర్, కార్యదర్శి మహేందర్‌రెడ్డి,ఎంపీటీసీ కారెంగుల శ్రీనివాస్, నాయకులు కర్రె సంజీవరెడ్డి, ఢిల్లీ శంకర్, దొడ్డె శంకర్, రేగుల తిరుపతి పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్, ఫిబ్రవరి19: మీర్జంపేట, పెగడపల్లిలో జరిగే సమ్మక్క-సారలమ్మ జాతర ప్రాంతాలను సుల్తానాబాద్ సీఐ జగదీశ్ పరిశీలించారు. జాతరకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఇక్కడ ఎస్ఐ ఓంకార్ యాదవ్, చైర్మన్లు ఉయ్యాల అశోక్, సుమన్,ఎంపీటీసీ సుముఖం నిర్మలామల్లారెడ్డి, మాజీ సర్పంచ్ ఆరెల్లి సుజాత రమేశ్ ఉన్నారు.

ధర్మారం,ఫిబ్రవరి19: ధర్మారం శివారులోని శీతల చెరువులో సమ్మక్క -సారలమ్మ గద్దెలను తహసీల్దార్ రజిత,ఎస్ఐ టీ సత్యనారాయణ పరిశీలించారు. ఏర్పాట్లపై ఉత్సవ కమిటీ కన్వీనర్ మేడవేని తిరుపతి,కోశాధికారి ఓరెం చిరంజీవి, సభ్యులతో వారు మాట్లాడారు.

జాతర ఏర్పాట్లను పరిశీలించిన సీపీ

ఫర్టిలైజర్‌సిటీ, ఫిబ్రవరి 19: గోదావరి ఒడ్డున నిర్వహించే సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ పరిశీలించారు. భక్తులకు సౌకర్యాలు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. సీసీ కెమెరాలు, స్పెషల్ టీమ్, కంట్రోల్ గది ఏర్పాటు చేశామన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. ఇక్కడ పెద్దపల్లి డీసీపీ చేతన, ఏసీపీ రమేశ్, సీఐలు ప్రసాద్‌రావు, ప్రమోద్ రావు ఉన్నారు. సమ్మక్క సారలమ్మ జాతర పనులను విశ్వహిందూ పరిషత్ నగర కార్యదర్శి మ్యాడగోని రవీందర్ ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించారు. ప్రత్యేక దర్శనం పేరిట టికెట్లు విక్రయించవద్దన్నారు. విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ కార్యకర్తలు 200మంది మూడు రోజుల పాటు జాతర ప్రాంగణంలో సేవలందిస్తారని తెలిపారు. విశ్వహిందూ పరిషత్ నగర కోశాధికారి వెంకటస్వామి, సంపత్ యాదవ్, ఆరెల్లి జలేందర్, ములుకుంట్ల శ్రీనివాస్, అడిగొప్పుల రాజు, మునిగాల సంపత్, కొండపర్తి లింగన్న, మద్దెల శ్రీనివాస్ ఉన్నారు.

మట్టి మాటున ఇసుక దందా

మానేరు ఒడ్డున వేసిన రోడ్డు

ముత్తారం, ఫిబ్రవరి 19: ఓడేడ్‌లో మట్టి మాటున ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నారు. గత వానకాలంలో గ్రామ శివారులోని మానేరు ఉప్పోంగడంతో రైతుల పొలాల్లోకి ఇసుక మేటలు వేశాయి. వీటిని తొలగించేందుకు అనుమతించాలని రైతులు కలెక్టర్‌కు విన్నవించారు. స్పందించిన ఆయన మైనింగ్ అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఇదే అదునుగా కొందరు అక్రమార్కులు ఇసుకను తీసుకెళ్లి భూములను చదును చేయిస్తామని నమ్మించి ఇసుక తరలింపునకు రైతుల పేరిట డీడీలు తీసి ఇసుకను తరలిస్తున్నారు. అయితే మైనింగ్ అధికారులు చూసిచూడనట్లు వదిలేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

డిగ్రీ ఫలితాల్లో గాయత్రి విద్యార్థుల ప్రతిభ

పెద్దపల్లి కమాన్, ఫిబ్రవరి 19 : శాతవాహన యూనివర్సిటీ ప్రకటించిన మొదటి, మూడో సెమిస్టర్ డిగ్రీ ఫలితాల్లో పెద్దపల్లి గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపారని చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. బీఎస్సీ, బీకాం విభాగంలో రణవేణి కావ్య (9.38), బత్తుల స్వప్న (9.1), ఆకుల శ్రీలేఖ (9.08), పుట్ట గాయత్రి (9.04), మైమున ఆఫ్రిన్ (9.0) మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. 8.0 జీపీఏ పైన 42 మంది విద్యార్థులు సాధించారని వివరించారు. కళాశాలలో సోమవారం వారిని అభినందించారు.

బైక్‌ర్యాలీలో పాల్గొన్న సీపీ, డీసీపీ, ఏసీపీ, పోలీసులు

హెల్మెట్ భారం కాదు.. బాధ్యత

- రామగుండం సీపీ శ్రీనివాసులు

జ్యోతినగర్, ఫర్టిలైజర్‌సిటీ, ఫిబ్రవరి 19: మన భద్రత కోసం హెల్మెట్ పెట్టుకోవడం భారం కాదని, బాధ్యతగా భావించాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ అన్నారు. రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ నిబంధనలు, హెల్మెట్ ఆవశ్యకతపై ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్‌లో సోమవారం నిర్వహించిన అవగాహన ర్యాలీని సీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అధిక వేగంతో హెల్మెట్ లేకుండా ట్రాఫిక్ సిగ్నల్స్ దాటుతూ ప్రయాణిస్తే విలువైన ప్రాణాలు పోతాయన్నారు. ఐదు నిమిషాల ఆలస్యంతో వచ్చే నష్టం ఏమీ లేదని, వేగంగా వెళ్లడం ద్వారా ప్రాణాలకే ముప్పు వాటిల్లుతుందన్నారు. హెల్మెట్ పెట్టుకోవడంతో సరైన గాలిరాదని, తమ హెయిర్ స్టైల్, కళ్లద్దాలు బయటికి కనబడటం లేదని కొందరు విస్మరిస్తున్నారని తెలిపారు. హెల్మెట్ పెట్టుకోకపోడంతో చాలా మంది వాహనదారులు రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాత పడుతున్నాని చెప్పారు. అనంతరం సీపీ పోస్టర్లను విడుదల చేశారు. ఎన్టీపీసీలో ప్రారంభమై బైక్ ర్యాలీ గాంధీచౌక్ వద్ద ముగిసింది. ఇక్కడ పెద్దపల్లి డీసీపీ చేతన, గోదావరిఖని ఏసీపీ ఎం రమేశ్, ఆర్టీవో రంగారావు, ఎంవీఐ భీమ్‌సింగ్, సీఐలు ప్రమోద్ రావు, ప్రసాద్‌రావు, రామగుండం ట్రాఫిక్ సీఐ రాజేంద్రప్రసాద్, ఎస్ఐలు ఉన్నారు.

పోలీసుశాఖకు మంచి పేరుతేవాలి

ఫర్టిలైజర్‌సిటీ, ఫిబ్రవరి 19: ట్రైనీ కానిస్టేబుళ్లు చిత్తశుద్ధితో పనిచేస్తూ పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని సీపీ శ్రీనివాసులు సూచించారు. కమిషనరేట్‌లో ట్రైనీ కానిస్టేబుళ్లతో మాట్లాడారు. పోలీసు ఉద్యోగం సాధించిన మీకు సమాజంలో, కుటుంబంలో మర్యాద, గౌరవం, గుర్తింపు లభిస్తుందన్నారు.

డిజిటలైజేషన్‌పై సమీక్ష

రామగిరి, ఫిబ్రవరి 19: సింగరేణి ఆర్జీ-3, ఏపీఏ ఏరియాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల పర్సనల్ ఫైల్స్, వివిధ రికార్డుల ను డిజిటలైజేషన్ చేయాలని ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో జీఎం కార్యాలయంలో వివిధ గనుల పర్సనల్ అధికారులు, సంక్షేమాధికారులు, క్లరికల్ సిబ్బందితో పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. రికార్డులను డిజిటలైజేషన్ చేసేందుకు ప్రణాళికలు రూపొందించుకొని గడువులోగా పూర్తి చేయాలని కోరారు. డెమోసెషన్ ఏ ర్పాటు చేసి డాక్యుమెంట్ స్కానింగ్‌లో అనుసరించాల్సిన విధా నాన్ని తెలిపారు. డీవైపీఎంలు గుర్రం శ్రీహరి, హరీశ్, పీఎంలు రవీంద్ర, సాయికృష్ణ, చిరంజీవి తదితరులున్నారు.

శివాజీకి నివాళి

జూలపల్లి, ఫిబ్రవరి 19 ః జూలపల్లి, పెద్దాపూర్, తేలుకుంటలో సోమవారం ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శివాజీ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ సర్పంచుల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు దారబోయిన నరసింహం, బీజేపీ మండలాధ్యక్షుడు కొప్పుల మహేశ్, నాయకులు పాల్గొన్నారు.

రిజియాన్‌ను సన్మానించిన కలెక్టర్

ఫర్టిలైజర్‌సిటీ, ఫిబ్రవరి 19: గత నెలలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో ఢిల్లీ రిపబ్లికేడ్ పరేడ్‌లో గోదావరిఖని సెక్రెడ్‌హార్ట్ పాఠశాల ఎన్‌సీసీ కేడెట్ రిజియాన్ ఆర్మీ వింగ్ తరపున వేడుకల్లో పాల్గొనగా అతడిని కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ సన్మానించారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ రిజియాన్‌ను సత్కరించి అభినందించారు. ఇక్కడ రిజియాన్ తల్లిదండ్రులు ఎస్‌కె షేక్ సలీమ్, పాఠశాల కరస్పాడెంట్ లవ్‌లీ జాకబ్, ప్రిన్సిపాల్ జ్యోత్స్న ఉన్నారు.

పర్సనల్ అధికారులతో సమీక్ష

యైటింక్లయిన్ కాలనీ, ఫిబ్రవరి 19: సింగరేణి ఆర్జీ- 2,3, ఏఎల్‌పీ పర్సనల్ విభాగం అధికారులతో కార్పొరేట్ పర్సనల్ జీఎం బీ హనుమంతరావు సోమవారం ఆర్జీ-2 ఏరియా కాన్ఫరెన్స్ హాల్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. పెండింగ్ కోర్టు కేసులు, సీఎంపీఎఫ్, మెడికల్ కార్డు, క్వార్టర్ల కేటాయింపు, నామినేషన్ ఫారాలు, పదోన్నతులు, డిపెండెంట్ ఎంప్లాయ్‌మెంట్ తదితర అంశాలపై చర్చించి అధికారులకు చర్చించి దిశా నిర్దేశం చేశారు. పర్సనల్ విభాగం అధికారులు రాజేంద్రప్రసాద్, రవీందర్‌రెడ్డి, అనిల్‌కుమార్, వేణుగోపాల్, వంశీధర్, శ్రీహరి, రవిచంద్ర, ఓంకారిబాబు, సాయి కృష్ణ, రాజు ఉన్నారు.

ఫర్టిలైజర్ సిటీ : పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్

పేదలకు మెరుగైన వైద్యం

- అర్హులందరికీ ఆరు గ్యారెంటీలు
- ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్

ఫర్టిలైజర్‌సిటీ, ఫిబ్రవరి 19: పేదలకు మెరుగైన వైద్యమందించడమే కాంగ్రెస్ సర్కారు లక్ష్యమని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. సింగరేణి మెడికల్ కళాశాలకు అనుబంధంగా ఉన్న గోదావరిఖని ప్రభుత్వ దవాఖానలో సోమవారం రూ. 16.73కోట్లతో క్రిటికల్ కేర్ భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. అలాగే పట్టణంలో తన క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రజా దర్బార్ నిర్వహించారు. ఆయాచోట్ల ఎమ్మెల్యే మాట్లాడారు. రానున్న రోజుల్లో సింగరేణి, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో దవాఖానలో మరో 50 పడకలు ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో రామగుండం అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానని చెప్పారు. అర్హులందరికీ ఆరు గ్యారెంటీలు అందిస్తామన్నారు. ఇక్కడ మెడికల్ సూప రింటెండెంట్ డాక్టర్ దయల్‌సింగ్, డాక్టర్ అప్పారావు, అరుణ, కార్పొరేటర్లు మహాంకాళి స్వామి, ఫక్రుద్దీన్, నాయకులు బొంతల రాజేశ్, పెండ్యాల మహేశ్, యుగేంధర్, ఇసంపల్లి అంజులు, తదితరులు ఉన్నారు.

ఛత్రపతి శివాజీకి నివాళి

గోదావరిఖని, ఫిబ్రవరి 19: గోదావరిఖనిలో ఛత్రపతి శివాజీ జయంతి ఘనంగా నిర్వహించారు. స్థానిక జీఎం కార్యాలయం సమీపంలోని మూల మలుపు వద్ద ఆరె కులస్తుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ శివాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు, కార్పొరేటర్లు, వివిధ అధ్యక్షులు పాల్గొన్నారు.

ఖేలో ఇండియా ఖోఖో సెంటర్ ప్రారంభం

ఖేలో ఇండియా ఖోఖో సెంటర్‌ను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

సుల్తానాబాద్, ఫిబ్రవరి 19 : సుల్తానాబాద్‌కు మంజూరైన ఖేలో ఇండియా ఖోఖో సెంటర్‌ను స్థానిక మార్కండేయ కాలనీలోని తెలంగాణ గ్రామీణా క్రీడా ప్రాంగణంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సీనియర్ క్రీడాకారులు సోమవారం అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డీవైఎస్‌వో సురేశ్ మాట్లాడారు. ఈ సెంటర్ ఐదేళ్ల పాటు కొనసాగుతుందన్నారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం శిక్షణ ఉంటుందన్నారు. భారత ఖోఖో జట్టు మాజీ క్రీడాకారుడు గెల్లు మధూకర్ యాదవ్ ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. జిల్లా క్రీడాకారులు శిక్షణను వినియోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా మాజీ సీనియర్ క్రీడాకారులు కాసేపు ఖోఖో ఆడి ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మినుపాల స్వరూప ప్రకాశ్ రావు, నాయకులు ముస్త్యాల రవీందర్, గాజులు రాజమల్లు, సాయిరి మహేందర్, దన్నాయక్ దామోదర్‌రావు, బిరుదు కృష్ణ, అంతటి శంకరయ్య, దాసరి రమేశ్, ముస్తాఫా, బీ రవిందర్, ఎండీ యూనస్‌పాషా, పాక మహేశ్, కుమార్ కిశోర్, అమిరిశెట్టి తిరుపతి, సిలివేరి మహేందర్, వేల్పుల సురేందర్, అబ్బయ్య గౌడ్, సత్యం, క్రీడాకారులు, చిన్నారులు పాల్గొన